## కాంగ్రెస్‌కు ఓటేస్తే..

# కష్టాలపాలవుతాం..

- నేను మీ నియోజకవర్గ బిడ్డను..
- ఆశీర్వదించి గెలిపించండి..
- ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- జుక్కల్ మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా ఘన స్వాగతం
- విజయం మీదేనంటూ మహిళల మంగళ హారతులు



డోన్‌గావ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే



నృత్యం చేస్తున్న హన్మంత్‌షిండే

నిజాంసాగర్, నవంబర్ 11: 'మీ నియోజకవర్గ బిడ్డను.. ఆశీర్వదించి గెలిపించండి..' అంటూ జుక్కల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి హన్మంత్‌షిండే ఓటర్లను అభ్యర్థించారు. జుక్కల్ మండలంలోని సావర్‌గావ్, వజ్రఖండి, సోపూర్, మధుర తండా, డోన్‌గావ్, దోస్తపల్లి, బంగారుపల్లి, మైబాపూర్, గుండూరు, జుక్కల్ గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రచారానికి వెళ్లిన ఆయనకు మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు తిలకం పెట్టి మళ్లీ విజయం సాధిస్తారని, నాలుగో సారి ఎమ్మెల్యేగా గెలుపొందుతారంటూ ఆశీర్వదించారు. అనంతరం షిండే మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు వలస నాయకులన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలపాలవుతామని అన్నారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని గుర్తించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మొదటిసారి అధికారం చేపట్టాక పింఛన్‌ను పెంచిందని, రెండో సారి రెట్టింపు చేసిందని, ఇప్పుడు అధికారంలోకి వస్తే దశల వారీగా పెంచుతుందని తెలిపారు. రైతుబంధును కూడా దశలవారీగా ఎకరానికి 16వేలకు పెంచి అందజేస్తామని చెప్పారు. అధికారంలోకి రాగానే మార్చి నెల నుంచి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం సరఫరా చేయడానికి సీఎం కేసీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని గుర్తుచేశారు. నాగమడుగు మత్తడి నిర్మాణం పూర్తయితే నియోజకవర్గం మొత్తం సస్యశ్యామలంగా మారుతుందని తెలిపారు. గడిచిన 65 ఏండ్లలో జరగని అభివృద్ధి పనులు కేవలం పదేండ్లలోనే చేశామని చెప్పారు. విద్య, వైద్యం తదితర అన్ని రంగాల్లో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. నాయకులు నీలూపటేల్, సాయాగౌడ్, శివానంద్, మాధవ్‌రావ్‌దేశాయ్, బొల్లి గంగాధర్, పెద్దకొడప్‌గల్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



వంట చేస్తున్న మహిళను ఓటు అడుగుతున్న నాయకులు



తండాలోని గిరిజన ఇంట్లో రొట్టె తింటున్న ఎమ్మెల్యే షిండే



ఎమ్మెల్యే హన్మంత్ షిండేకు బొట్టు పెడుతున్న మహిళలు

## బీఆర్‌ఎస్‌లోకి చేరికలు

పిట్లం, నవంబర్ 11: పిట్లం మండలంలోని తిమ్మానగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు బోర్‌వెల్ సంతోష్‌రెడ్డి శనివారం ఎమ్మెల్యే హన్మంత్‌షిండే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో హన్మంత్ షిండే చేసిన అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు విజయ్, దేవేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, శ్రీఖర్‌రెడ్డి, పండరి, జయ విఠల్, శపథంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంతోష్‌రెడ్డికి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే షిండే



బీఆర్‌ఎస్‌లో చేరిన మాగి గ్రామస్తులు

## 'తల్లిలాంటి బీఆర్‌ఎస్ పార్టీని వీడబోము..'

నిజాంసాగర్, నవంబర్11: తల్లిలాంటి బీఆర్‌ఎస్ పార్టీని వీడబోమని మండలంలోని మాగి గ్రామానికి చెందిన పలువురు వ్యక్తం చేశారు. మాగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లోకి చేరడంతో వారికి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి మాగి గ్రామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పుట్టిన బిడ్డ తల్లి వద్ద ఎంత భద్రంగా ఉంటుందో సాధించిన తెలంగాణ కేసీఆర్ తోనే భద్రంగా ఉంటుందని, అభివృద్ధి సాధిస్తుందన్నారు. అందుకే తాము నిజం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ నుంచి తిరిగి బీఆర్‌ఎస్ పార్టీలోకి వచ్చామని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, నారాయణ, ప్రకాశ్, సాయిలు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిని వివరిస్తూ.. జోరుగా ప్రచారం

పెద్దకొడప్‌గల్/ డోంగ్లీ, నవంబర్11: రాష్ట్ర ప్రభుత్వం గడిచిన ఐదేండ్లలో చేసిన అభివృద్ధిని ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రజలకు వివరిస్తున్నారు. మండలంలోని పోచారం, పోచారం తండా, శివాపూర్, అంజని, కాటేపల్లి, కాటేపల్లి తండా గ్రామాల్లో శనివారం అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అభివృద్ధికి పట్టం కట్టాలని, మరోసారి ఎమ్మెల్యేగా హన్మంత్‌షిండేను గెలిపించాలని నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రచార కార్యదర్శి ఎన్ఎమ్ బాల్‌రాజ్, సర్పంచులు తిరుమల్‌రెడ్డి, విఠల్, పండరీనాథ్ రావు, నాయకులు యాదవ్‌రావు, మొగులయ్య, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డోంగ్లీ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచార రథాల ద్వారా బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసి షిండేకు మరోసారి పట్టం కట్టాలని కోరుతున్నారు.



పెద్దకొడప్‌గల్‌లో ఎల్ ఈడీ స్క్రీన్ ద్వారా ప్రచారం నిర్వహిస్తున్న నేతలు


NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

PLOT FOR SALE
★ హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

DISTRIBUTORS WANTED
★ Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.
NT-320905

CHANGE OF NAME
★ I NOOTIN (Old Name) W/o SYED MOIZ R/o.H.No:4-7-8/C, Islampura, Dist. Kamareddy 503111, has changed my name to NUREEN BEGUM (New Name) W/o SYED MOIZ for all my future purpose.
NTZ-318528

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

WANTED
★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం॥లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244

CHANGE OF NAME
★ I, GALREDDY NARAYAN REDDY, R/o. H.No. 1-56/1, Adloor, Kamareddy, TS-503 111. Changed My Name as THIRISHAM GAL REDDY, S/o. Narayan Reddy.
NT-320795

BUSINESS OFFER
★ మా ఫ్రాంచైజీ ద్వారా ఇంట్లో ఉంటూ Onlineలో మా Products Sales చేస్తూ రోజుకు 1500 to 2000 వరకు సంపాదించుకోండి. Investment: 35,000/-. 8885714703.
NT-320361-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.